## మూడేండ్లుగా స్కాలర్‌షిప్‌లు రావడం లేదు

సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్

ఖలీల్‌వాడి, జూలై 26 : మూడు సంవత్సరాలుగా కళాశాలలకు స్కాలర్‌షిప్‌లు రావడం లేదని ప్రైవేట్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు అంబోజి హరిప్రసాద్, కార్యదర్శి సంజీవ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఉమెన్స్ కళాశాలలో జిల్లాకేంద్రంలోని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు శుక్రవారం సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. స్కాలర్‌షిప్‌లు రాక కళాశాలలో ఉపాధ్యాయులకు కనీస వేతనాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ, ప్రధానకార్యదర్శి రామకృష్ణ హాజరై అసోసియేషన్‌కు మద్దతు తెలిపారు.

## 'ఆగస్టు 15లోగా రుణమాఫీ చేయాలి'

ఖలీల్‌వాడి, జూలై 26 : ఆగస్టు 15వ తేదీలోగా పంట రుణాలు రూ. 2 లక్షలు మాఫీ చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు దేగాం యాదాగౌడ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్‌లో షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తానన్నడం సంతోషకరమన్నారు. మాధవ్‌నగర్ రైల్వే బ్రిడ్జి పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని, ఎంపీ అర్వింద్ ప్రత్యేక చొరవ చూపి, త్వరగా పూర్తయ్యేలా చూడాలని కోరారు. సమావేశంలో అర్బన్ అధ్యక్షుడు అంబిక సత్యనారాయణ, అర్బన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెడ గంగాధర్, జనరల్ సెక్రటరీ శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాని రైతులు అధికారులను సంప్రదించాలి

రైతుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న జిల్లా వ్యవసాయాధికారి

మోర్తాడ్, జూలై26: కమ్మర్‌పల్లి మండలం ఇనాయత్‌నగర్ గ్రామంలో జిల్లా వ్యవసాయాధికారి వాజిద్‌హుస్సేన్ శుక్రవారం పర్యటించారు. రుణమాఫీ వచ్చిందా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి లక్షలోపు రుణమాఫీ రాని రైతులు బ్యాంకు, వ్యవసాయాధికారులను సంప్రదించాలని సూచించారు. అనంతరం గ్రామంలో పంటల నమోదును పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్, ఏఈవో సాయిరాంరాజు పాల్గొన్నారు.

## కేసీఆర్ హయాంలోనే పీహెచ్‌సీ మంజూరు

ఆర్మూర్‌టౌన్, జూలై26: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలోనే ఆలూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరైందని బీజేపీ నాయకులు అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. తమ ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసిందని స్థానిక కాంగ్రెస్ నాయకులు పేర్కొనడం సరికాదన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డిని విమర్శించడం మానుకోవాలని హితవుపలికారు. నాయకులు బండారి యాదగిరి, గిరీశ్ పాల్గొన్నారు.

## ఇంటింటికీ మొక్కల పంపిణీ

భీమ్‌గల్‌లో మొక్కలను అందజేస్తున్న నాయకులు

మోర్తాడ్/భీమ్‌గల్, జూలై 26: వనమహోత్సవంలో భాగంగా మోర్తాడ్ సీహెచ్‌సీ ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో మోర్తాడ్ సీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. భీమ్‌గల్ మండల కేంద్రంలోని 1,2,3,4 వార్డుల్లో ఇంటింటికీ మొక్కలను మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలతా సురేందర్, కమిషనర్ కమిషనర్ రామకృష్ణ, వార్డు కౌన్సిలర్లతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. వైస్‌చైర్మన్ గున్నాల బాలభగత్, కౌన్సిలర్లు ధారావత్ లింగయ్య, మూతలతా లింబాద్రి, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయల చంద్రశేఖర్‌కు నివాళి

శక్కర్‌నగర్/నవీపేట, జూలై 26: ఇటీవల రైలు ప్రమాదంలో మృతి చెందిన సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా నాయకుడు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాయల చంద్రశేఖర్ సంతాప సభను శుక్రవారం బోధన్‌లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం ప్రకటించారు. పార్టీ రాష్ట్ర నాయకుడు ప్రభాకర్, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేశ్, నాయకులు గుమ్మల గంగాధర్, పార్వతీ రాజేశ్వర్, పుట్టి నాగన్న, పడాల శంకర్, పీఓడబ్లు పట్టణ అధ్యక్షురాలు నాగమణి పాల్గొన్నారు.

నవీపేట మండలంలోని ఆభంపట్నం గ్రామంలో సీపీఐఎంఎల్ (ప్రజాపంథ) ఆధ్వర్యంలో రాయల చంద్రశేఖర్ సంతాప సభను నిర్వహించారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ సభ్యుడు నరేందర్, నాయకులు రాజేశ్వర్, సాయిరెడ్డి, రాజేశ్వర్ లింబాద్రి, హన్మాండ్లు, కవిత, సుజాత, రేఖ, కార్మికులు పాల్గొన్నారు.

# 'ప్రజాపాలన' దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు

- అదనపు కలెక్టర్ అంకిత్
- పలు మండలాల్లో విస్తృత పర్యటన

పొతంగల్‌లో ప్రజాపాలన కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

కోటగిరి/బోధన్ రూరల్, జూలై 26 : ప్రజాపాలనకు వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా.. ఆన్‌లైన్‌లో నమోదు చేసి సమస్యలను పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. కోటగిరి ఉమ్మడి మండలంలో ఆయన శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజాపాలన కేంద్రానిన పరిశీలించారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించినవి తదితర వివరాలను ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, ఎంపీవో చందర్‌ను అడిగి తెలుసుకున్నారు. కోటగిరి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నోట్‌బుక్స్ వచ్చాయా, యూనిఫాంలు ఇచ్చారా, భోజనం ఎలా ఉంది అని విద్యార్థినులతో మాట్లాడి తెలుసుకున్నారు. గడువు ముగిసిన సరుకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వంట గదిని శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారిణి సవితారాణి, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, ఏపీవో గంగారాం, కార్యదర్శి ముజాఫర్‌బేగ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పొతంగల్ తహసీల్ కార్యాలయంలో, బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజాపాలన కేంద్రాలను పరిశీలించారు. అనంతరం పొతంగల్‌లోని బీసీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట పొతంగల్ ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వెంకట్, బోధన్ ఎంపీవో మధుకర్, మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఏఈ సాయిలు తదితరులు ఉన్నారు.

## టీయూలో మూట్ కోర్టు పరీక్షలు

పరీక్షకు హాజరైన విద్యార్థులు

డిచ్‌పల్లి, జూలై 26 : టీయూ న్యాయ కళాశాలలో ఎల్ఎల్‌బీ చివరి సంవత్సర విద్యార్థులకు మూట్ (నమూనా) కోర్టు పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా నిజామాబాద్ సీనియర్ న్యాయవాది వెంకటేశ్వర్లు హాజరయ్యారు. మన రాష్ట్రం–నిఘా వ్యవస్థ, వ్యక్తి స్వేచ్ఛ అంశాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నారాణి, డాక్టర్ జెట్లింగ్ ఎల్లోసా, డాక్టర్ స్రవంతి, డాక్టర్ నాగజ్యోతి పాల్గొన్నారు.

## నేడు 320 ట్రాక్టర్ల ఇసుక వేలం

రెంజల్, జూలై 26: మండలంలోని నీలా గ్రామ శివారులో సీజ్ చేసిన 320 ట్రాక్టర్ల ఇసుకను శనివారం ఉదయం 11 గంటలకు తహసీల్ కార్యాలయంలో వేలం వేస్తామని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ శివారులో డంప్ చేసిన సుమారు 320 ట్రాక్టర్ల ఇసుకను గుర్తించి సహాయ సంచాలకులు, భూగర్భ శాఖ సిబ్బంది సమక్షంలో పంచనామా నిర్వ హించినట్లు తహసీల్దార్ తెలిపారు. ఇసుకను శుక్రవారం సాయంత్రం వేలం వేసేందుకు ఏర్పాటు చేయగా, వ్యాపారులు హాజరు కాలేదని పేర్కొన్నారు. దీంతో వేలం శనివారానికి వాయిదా పడిందని, ఆసక్తి ఉన్న వ్యాపారులు ముందుగా దరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

## హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

బోధన్, జూలై 26: ఆరోగ్యశాఖకు చెందిన అధికారులు, సిబ్బంది ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణపై, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని బోధన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజు సూచించారు. శుక్రవారం పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాలను ఆయన పర్యవేక్షించారు. పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారిణి నిర్మల, రవి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## స్మితాసబర్వాల్ క్షమాపణ చెప్పాలి

నవీపేట, జూలై 26: దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితాసబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం దివ్యాంగుల సంఘం నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు సతీశ్, రాజు, ఎఆర్‌పీఎస్ నాయకుడు మానికోళ్ల గంగాధర్ ఉన్నారు.

## టీయూకు రూ.200 కోట్ల బడ్జెట్ కేటాయించాలి

రిజిస్ట్రార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

డిచ్‌పల్లి, జూలై 26 : యూనివర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తున్నామని పీడీఎస్‌యూ జిల్లా ప్రధానకార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. టీయూకు రూ. 200 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. టీయూలోని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని రిజిస్ట్రార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గర్ల్స్ హాస్టల్, స్టేడియం నిర్మాణం, నూతన ఉపాధి కోర్సులు తీసుకురావాలని, ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ వీసీలను నియమించాలని, హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ నాయకులు ప్రిన్స్, రవీందర్, అక్షయ్, ఆకాశ్, రాకేశ్ పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంక్షేమానికి మరో రూ. 100 కోట్లు కేటాయించాలి

సుభాష్‌నగర్, జూలై 26 : బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 50 కోట్లు, దేవాదాయశాఖకు రూ. 189 కోట్లు ప్రకటించడంపై బ్రాహ్మణ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని గీతభవన్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించగా. సంఘం రాష్ట్ర ప్రతినిధి రొట్ట యుగేందర్ మాట్లాడారు. బ్రాహ్మణ స్వయం ఉపాధి పథకం, వివేకానంద విద్యాపథకం కోసం 800 మందిని ఎంపిక చేశారని, ఈ పథకాల కోసం రూ. 100 కోట్లు అవసరమవుతాయని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు చెప్పారు. విదేశీ విద్యా పథకానికి ఎంపికైన 300 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆయా పథకాలకు ప్రభుత్వం మరో రూ.100 కోట్లు కేటాయించాలని కోరారు. సమావేశంలో బ్రాహ్మణ సంక్షేమ వేదిక జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రశాంత్ జోషి, రవితేజ, రమణశర్మ పాల్గొన్నారు.

## బోధన్‌లో పోలీసుల స్పెషల్ డ్రైవ్

శక్కర్‌నగర్, జూలై 26: బోధన్‌లో పట్టణ సీఐ సంద్ర వీరయ్య ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం ప్రత్యేక వాహనాల తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు అతిక్రమించి, రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్న సుమారు 15 ద్విచక్రవాహనాలు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పట్టుకున్న వాహనాల యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, మరోమారు ఇలాగే కొనసాగితే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. నిబంధనలు పాటించకపోతే కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

## ఆర్టీసీ డిపోలో కంటి వైద్యశిబిరం

ఖలీల్‌వాడి, జూలై 26 : రోడ్డు ప్రమాద రహిత వారోత్సవాల్లో భాగంగా జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ డిపో–1లో గిరిజ అడ్వాన్స్‌డ్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం కంటి వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ పీబీ కృష్ణమూర్తి ఆర్టీసీ సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించి, సూచనలు చేశారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ జానిరెడ్డి, డిపో మేనేజర్ ఆనంద్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల అందజేత

డిచ్‌పల్లి, జూలై 26 : మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్‌లో బాలల కోసం భారత రాజ్యప్రవేశిక పుస్తకాలను హెచ్ఎం, డీసీఈవో సెక్రటరీ సీతయ్య శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్ద పోచమ్మ పండుగ

కోటగిరి/బోధన్ రూలర్, జూలై 26: కోటగిరి మండల కేంద్రంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో పెద్ద పోచమ్మ పండుగ, బోధన్ మండలంలోని చిన్న మావంది గ్రామంలో బోనాల పండుగ శుక్రవారం నిర్వహించారు. మహిళలు డప్పువాయిదాల మధ్య బోనాలను ఊరేగించారు. గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు బాగుండాలని కోరుతూ మొక్కులు తీర్చుకున్నారు.

## 7న ఓబీసీ జాతీయ మహాసభలు

ఖలీల్‌వాడి, జూలై 26 : పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఆగస్టు 7న జాతీయ ఓబీసీ జాతీయ మహాసభలను నిర్వహించనున్నట్లు బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తెలిపారు. జిల్లాకేంద్రంలో ఇందుకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ రంగాల్లో బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆకుల ప్రసాద్, రవీందర్, వినోద్ కుమార్, శంకర్, శ్రీలత, స్వామి, బసవ రాజు, నర్సయ్య, అనిల్ పవార్, మురళి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతల పూడ్చివేత

గుంతలను పూడ్చివేయిస్తున్న నాయకులు

చందూర్, జూలై 27: మండలకేంద్రంలోని బస్టాండ్ నుంచి గ్రామంలోకి వెళ్లే రోడ్డు.. వర్షానికి పూర్తిగా ధ్వంసమైంది. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న స్థానిక నాయకులు.. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి సహకారంతో గుంతలను శుక్రవారం పూడ్చివేయించారు.

## బాలికపై లైంగికదాడి చేసిన నిందితుడిని శిక్షించాలి

శక్కర్‌నగర్, జూలై 26: హైదరాబాద్‌లోని మలక్‌పేట్ అంధుల పాఠశాలలో మూడో తరగతి అంధ విద్యార్థినిపై లైంగికదాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని వికలాంగ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాతా సూర్యవంశీ డిమాండ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అదే పాఠశాలలో స్కావెంజర్ విధులు నిర్వహించే నరేశ్ అనే వ్యక్తి చిన్నారిపై లైంగికదాడి చేయడం పాశవికమన్నారు.

## పాఠశాలల్లో పనులను త్వరగా పూర్తిచేయాలి

ధర్పల్లి, జూలై 26 : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి, డీఎల్పీవో శ్రీనివాస్ సూచించారు. మండలంలోని ప్రాజెక్టు రామడుగు, కేశారం, మైలారం గ్రామాల్లోని పాఠశాలలను ఆయన శుక్రవారం పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులతోపాటు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. డిజిటల్ విద్యబోధనను పరిశీలించారు. అనంతరం డ్రైడే –డ్రైడేపై గ్రామంలో అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎంపీడీవో బాలకృష్ణ, కార్యదర్శి సైఫుద్దీన్ ఉన్నారు.

## మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు

మొక్కలు నాటుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు, గీత కార్మికులు

కోటగిరి/ రుద్రూర్, జూలై 26 : వన మహోత్సవంలో భాగంగా మండలంలోని రాంపూర్ చెరువుకట్టపై ఎక్సైజ్ శాఖ అధికారులు గీత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఈత, ఖర్జూరాకు సంబంధించిన 500 మొక్కలు శుక్రవారం నాటారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ పవన్, అబ్కారీ ఎస్సై రామ్‌కుమార్, గీత పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్‌గౌడ్, సురేశ్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, పండరీగౌడ్, వెంకాగౌడ్, యాదగిరిగౌడ్ పాల్గొన్నారు. రుద్రూర్ మండలకేంద్రంలోని మండల సమీకృత భవనం పరిధిలో ఎంపీడీవో సురేశ్‌బాబు మొక్కలు నాటారు. మొక్కలకు పాదులు తీయించారు. ఎంపీడీవో సురేశ్‌బాబు, ఏపీవో మనోహర్, సెక్రటరీ గంగాధర్, టీఏలు ఉన్నారు.

## మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలి

వినతి పత్రాన్ని అందజేస్తున్న తెడ్డు పోశెట్టి, నాయకులు

నవీపేట, జులై 26: మండల కేంద్రంలోని శివాజీనగర్ తదితర ప్రాంతాల్లో మిషన్ భగీరథ నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్థానిక జీపీ కార్యదర్శి రవీందర్‌నాయక్‌కు జన వికాస సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ తెడ్డు పోశెట్టి వినతి పత్రం అందజేశారు. శివాజీనగర్‌లో బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంక్ ద్వారా కొన్ని ప్రాంతాలకే నీరు సరఫరా అవుతోందని పేర్కొన్నారు. మండల కేంద్రంలో కుక్కల బెడదను నివారించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు యూత్ సభ్యులు జనార్దన్, జడల నరేశ్, సందీప్, నర్సింహులు, వినయ్‌రచ్చ తదితరులు ఉన్నారు.

కందకుర్తి వద్ద గోదావరినదిలో శుక్రవారం నీటి ప్రవహం పెరుగుతుంది. ఎగువ నుంచి వాగులు, వంకల నీరు నదిలోకి చేరుతోంది.
–రెంజల్, జూలై 26

## సంక్షిప్తంగా..

- **వర్షానికి ఇండ్లు కూలిపోయిన వారు దరఖాస్తు చేసుకోవాలి -** కోటగిరి, జూలై 26 : వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో 24 ఇండ్లు కూలిపోయాయని తహసీల్దార్ సునీత తెలిపారు. ఇందులో 21 ఇండ్లు స్వల్పంగా, మరో 3 ఇండ్లు పూర్తిగా కూలిపోయానని తెలిపారు. బాధితులు కూలిన ఇంటి వద్ద ఫొటో దిగి, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా నంబర్‌తో తహసీల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
- **విద్యార్థులకు పరిసరాల శుభ్రత పై అవగాహన -** పొతంగల్, జూలై 26 : పరిసరాలతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని హెచ్‌ఈవో గోవర్ధన్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని జడ్పీహెచ్ఎస్‌ను ఆరోగ్య సిబ్బందితో కలిసి శుక్రవారం సందర్శించారు. సీజనల్‌వ్యాధులు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.
- **రుణమాఫీ కానీ రైతులు పేర్లు నమోదు చేయించుకోవాలి -** సిరికొండ, జూలై 26 : మండలకేంద్రంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా, సహకార సంఘంలో రుణమాఫీ కాని వారు తమ వద్ద వివరాలను నమోదు చేయించుకోవాలని కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బాబూరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, రుణమాఫీ అయ్యేలా చూస్తామని పేర్కొన్నారు.
- **ఇద్దరు మట్కారాయుళ్ల అరెస్టు** – వినాయక్‌నగర్, జూలై 26 : నగరంలో మట్కా ఆడుతున్న ఇద్దరిని ప్రత్యేక పోలీస్ బృందం శుక్రవారం అరెస్టు చేసింది. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మట్కా ఆడుతున్న అబ్దుల్ అజీజ్, అబ్దుల్ సుశీత్‌ను అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ.6,290 నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులను సంబంధిత పోలీస్‌స్టేషన్‌లోఅప్పగించగా.. కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.
- **బోర్గాం పాఠశాల తనిఖీ -** మోపాల్ (ఖలీల్‌వాడి), జూలై 24 : మోపాల్ మండలం బోర్గాం ప్రభుత్వ పాఠశాలను డీఈవో దుర్గాప్రసాద్ శుక్రవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం ఎలా పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.
- **నోట్‌పుస్తకాల పంపిణీ-** బోధన్ రూరల్, జూలై 26 : సాలూర మండలంలోని తగ్గెల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాదాల చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ ఠాగూర్ శుక్రవారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ లక్ష్మి, హెచ్ఎం ధన్‌రాజ్ పాల్గొన్నారు.
- **వాహనాల తనిఖీ -** భీమ్‌గల్, జూలై 26: మండల కేంద్రంలో శుక్రవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. నిబంధనలు పాటించని 27 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.
- **విద్యార్థినికి అభినందన -** భీమ్‌గల్, జూలై 26: ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలింపిక్ క్విజ్ పోటీల్లో స్థానిక జడ్పీ హెచ్ఎస్ విద్యార్థిని వాణి 5వ స్థానంలో నిలిచింది. శుక్రవారం ఆమెను ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య ఆధ్వర్యంలో సన్మానించి టిషర్ట్, రూ.500 సాయం అందజేశారు.
- **బాధ్యతల స్వీకరణ** –ఏర్గట్ల, జూలై 26: స్థానిక తహసీల్దార్‌గా శ్రీలత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని అన్నారు.
- **రైతులకు అవగాహన -** మాక్లూర్, జూలై26: మాదాపూర్ గ్రామానికి చెందిన రైతు బొంతల శేఖర్‌రావు తన వరి పొలంలో వాడిన 'మునారా ఎన్‌టాక్' మందులపై రైతులకు ఆ కంపెనీకి డీలర్లు క్షేత్రస్థాయిలో శుక్రవారం అవగాహన కల్పించారు.
- **పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడుకి సన్మానం-** ఏర్గట్ల, జూలై 26: తడ్‌పాకల్ జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కృష్ణ ప్రసాద్ ఇటీవల పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో ఉపాధ్యాయులు శుక్రవారం సన్మానించారు. హెచ్ఎం జావిద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- **క్రీడాదుస్తుల పంపిణీ-** ముప్కాల్, జూలై 26: వేంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు విజ్జేశ్ గౌడ్ ఆ గ్రామానికి చెందిన క్రీడాకారులకు క్రీడా దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు.

## వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

బోధన్‌లో పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ జయరాజ్

మోర్తాడ్/ ముప్కాల్/ నందిపేట్/ ఆర్మూర్‌టౌన్/ శక్కర్‌నగర్/ఆర్మూర్‌టౌన్, జూలై26: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లకు ఎంపీడీవోలు సూచించారు. శుక్రవారం మోర్తాడ్‌లో ఎంపీడీవో తిరుమల, కమ్మర్‌పల్లి మండలం నాగాపూర్ గ్రామంలో ఎంపీడీవో రాజశ్రీనివాస్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వర్షపునీరు నిలిచిన ప్రాంతాల్లో అయిల్‌బాల్స్ వేయించారు. ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మురికి కాలువలను ఎంపీవో మహ్మద్ గౌస్ ఆశవర్కర్లతో కలిసి పరిశీలించారు. దగ్గరుండి గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించారు. నందిపేట్‌